


APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com




సంపుటి :9 సంచిక : 205 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 30-12-2022 శుక్రవారం పేజీలు :4 వెల : రూ.3/-

# కందుకూరు బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మోదీ, జగన్,చంద్రబాబు



**అమరావతి :** నెల్లూరు జిల్లా కందుకూరు తెదేపా సభలో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారికి సీఎం జగన్ సంతాపం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సాయం ప్రకటించారు. ఈ మేరకు అధికారులను ఆదేశించారు.

కందుకూరులో తెదేపా అధినేత చంద్రబాబు పాల్గొన్న 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' సభకు కార్యకర్తలు భారీగా తరలిరావడంతో బుధవారం రాత్రి తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 8 మంది మృతిచెందగా.. ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. కార్యకర్తలు భారీగా తరలిరావడంతో తోపులాట జరిగి ఒకరిపై ఒకరు పడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సమావేశానికి కార్యకర్తలు భారీగా తరలి రావడంతో ఎన్టీఆర్ కూడలి మొత్తం జనంతో కిక్కిరిసిపోయింది. చంద్రబాబు వాహనంతో వచ్చేవారూ ఎక్కువగానే ఉన్నారు. వారంతా ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని గుండంకట్ట వీధిలోకి నెట్టుకుంటూ వెళ్లారు. అప్పటికే అక్కడ జనం ఉండటంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. క్షతగాత్రులు ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

**కందుకూరు ఘటనపై మోదీ దిగ్భ్రాంతి.. ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

ఏపీలోని నెల్లూరు జిల్లా కందుకూరులో నిర్వహించిన తెదేపా సభలో తొక్కిసలాట జరిగి 8 మంది మృతి చెందడంపై ప్రధాని నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనతో తీవ్రంగా కలత చెందినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ట్వీట్ చేసింది.

మృతుల కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పీఎంఎన్ఆర్ఎఫ్ (ప్రధానమంత్రి జాతీయ సహాయనిధి) నుంచి మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50వేల ఎక్స్‌గ్రేషియా అందజేయనున్నట్లు ప్రధాని ప్రకటించారు.

**మృతుల కుటుంబాలకు తెదేపా రూ.25లక్షల చొప్పున ఆర్థికసాయం**

నెల్లూరు జిల్లా కందుకూరు ఘటనలో మృతిచెందిన తెదేపా కార్యకర్తల కుటుంబాలకు రూ.25లక్షల చొప్పున పరిహారం అందజేయాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు తెదేపా అధినేత చంద్రబాబు పార్టీ సీనియర్ నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో నిర్ణయం తీసుకున్నారు. మృతుల కుటుంబాలకు పార్టీ తరఫున రూ.10లక్షల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని తొలుత ప్రకటించినా.. తాజాగా ఆ మొత్తాన్ని పెంచారు.

తెదేపా తరఫున తొలుత ప్రకటించిన రూ.10లక్షల స్థానంలో రూ.15లక్షలను బాధిత కుటుంబాలకు అందజేయనున్నారు. దీంతో పాటు పార్టీకి చెందిన పలువురు నేతలు కూడా వ్యక్తిగతంగా ఆర్థికసాయం ప్రకటించారు. పార్టీ నేతలు ప్రకటించిన రూ.10లక్షలతో కలిపి మొత్తం రూ.25లక్షల చొప్పున మృతుల కుటుంబాలకు ఇవ్వనున్నారు.







# కరోనా ఉద్ధృతిపై అవన్నీ తప్పుడు నివేదికలే: చైనా

**బీజింగ్:** కరోనా వైరస్ కొత్త వేరియంట్లతో చైనా విలవిల్లాడుతోంది. కొవిడ్ బాధితుల ప్రాణాలు కాపాడేందుకు ఆక్సిజన్‌కు డిమాండ్ ఏర్పడిందని, శ్మశాన వాటికలు రగులుతూనే ఉన్నాయంటూ కథనాలు వెలువడుతున్నాయి.హొఅయితే, ఈ వార్తలను చైనా తోసిపుచ్చింది. ఇవన్నీ వక్రీకరించిన కథనాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. కరోనా ప్రారంభమైన నాటి నుంచి ప్రజల ప్రాణాలను కాపాడేందుకే తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందని వెల్లడించింది.

'ప్రజల ప్రాణాలు కాపాడేందుకు అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాం. దశలవారీగా వైరస్ విజృంభిస్తోంది. దానిని ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. సమయానుకూలంగా శాస్త్రీయ పద్ధతులను చైనా అనుసరిస్తోంది' అని విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు.

కరోనా కేసుల సునామీతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నప్పటికీ జీరో కొవిడ్ విధానం నుంచి చైనా క్రమంగా దూరంగా జరుగుతోంది. విదేశాల నుంచి చైనాకు వచ్చే



ప్రయాణికులకు వచ్చే నెల 8వ తేదీ నుంచి క్వారంటైన్ నిబంధనను ఎత్తివేస్తున్నట్లు చైనా ప్రకటించింది. కొవిడ్ స్థాయిని క్లాస్ 'ఎ' ఇన్‌ఫెక్షన్ల నుంచి క్లాస్ 'బి' కి తగ్గిస్తున్నట్లు చైనా జాతీయ హెల్త్ కమిషన్ ప్రకటించింది. తద్వారా కొవిడ్ రోగులు, వారితో సన్నిహితంగా మెలిగిన వారికి తప్పనిసరి క్వారంటైన్ సహా కేసులు నమోదయ్యే ప్రాంతాల్లో లాక్ డౌన్ అవసరం లేకుండా పోయింది. చైనాలో 40 రకాల ఇన్ఫెక్షన్లను ఎ,బి,సి కేటగిరిల్లో వర్గీకరించారు. 'ఎ' కేటగిరిలో కలరా, ప్లేగు వంటివి ఉన్నాయి.హొమరోపక్క అంతర్జాతీయ ప్రయాణాలపై ఆంక్షలు సడలించడంతో చైనీయులు విదేశాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు.

చైనా ఉద్ధృతిని చూసి ప్రపంచ దేశాలు వణికిపోతున్నాయి. చైనా నుంచి వచ్చే ప్రయాణికుల నుంచి వైరస్ వ్యాపించకుండా చర్యలు చేపడుతున్నాయి. ఈ జాబితాలో ఇప్పటికే భారత్, ఇటలీ, జపాన్, తైవాన్ వంటి దేశాలుండగా.. తాజాగా అమెరికా కూడా చేరింది. తమ దేశానికి వచ్చే చైనీయులకు కొవిడ్ పరీక్షలు తప్పనిసరి చేసింది. దీని ప్రకారం విమానం ఎక్కడానికి 48 గంటల ముందు వచ్చిన నెగెటివ్ ధ్రువపత్రాన్ని చూపించాల్సి ఉంది. జనవరి 5 నుంచి ఈ నిబంధన అమల్లోకి రానుంది. చైనాతో పాటు హాంకాంగ్, మకావు నుంచి వచ్చే వారికి కూడా ఇది వర్తిస్తుంది.

**కోవిడ్ కొత్త వేరియంట్ల తయారీ కేంద్రంగా చైనా!**

చైనాలో కోవిడ్ మహమ్మారి వేగంగా వ్యాప్తి చెందుతూ లక్షల మందికి సోకుతోంది. కొద్ది రోజుల్లోనే దేశంలోనే 60 శాతం జనాభాకు ఈ వైరస్ సోకే ప్రమాదం ఉందనే నివేదికలు కలవర పెడుతున్నాయి. అందుకు ప్రధానంగా ఒమిక్రాన్ కొత్త వేరియంట్ బీఎఫ్.7తో పాటు మరో మూడు వేరియంట్లు కారణమని గుర్తించారు. ఈ క్రమంలోనే ఓ షాకింగ్ న్యూస్ యావత్ ప్రపంచాన్ని ఆందోళనకుహొగురి చేస్తోంది. కోవిడ్-19 విజృంభణతో చైనా కొత్త వేరియంట్ల పుట్టుకకు బలమైన కేంద్రంగా మారబోతోందని ఆరోగ్య విభాగం నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజాగ్రహంతోహొజీరో కోవిడ్ పాలసీకి మంగళం పాడిన చైనా ప్రభుత్వం, జనవరి 8 నుంచి విదేశీ ప్రయాణికుల క్వారంటైన్ నిబంధనలనూ ఎత్తివేసింది. మరోవైపు.. రోజువారీ కోవిడ్ నివేదికలను వెల్లడించటాన్ని ఆపివేసింది చైనా జాతీయ ఆరోగ్య కమిషన్. కొద్ది రోజులుగా వేలాది మంది వైరస్ బారినపడినట్లు తెలుస్తోంది. వైద్య వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. వ్యాక్సినేషన్ సరిగా లేకపోవటం, రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల చైనాలో.. ప్రపంచ జనాభాలోని ఐదోవంతు మందిలో ఈ వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది.

# నకిలీ మెడికల్ సర్టిఫికెట్ల స్కామ్.. తెలుగు రాష్ట్రాలు సహా 91 చోట్ల సీబీఐ సోదాలు






**హైదరాబాద్ :** నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ నంబర్ల వ్యవహారంలో దేశ వ్యాప్తంగా 91 చోట్ల సీబీఐ సోదాలు నిర్వహించింది. విదేశాల్లో ఎంబీబీఎస్ చదివి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించే ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ పరీక్షలో ఫెయిల్ అయిన 73 మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందారు. పలు స్టేట్ మెడికల్ కౌన్సిల్‌లో నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్లతో ఈ సర్టిఫికెట్లు పొందినట్టు కేంద్ర ఆరోగ్యశాఖ గుర్తించింది.

దీనిపై కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి సునీల్ గుప్తా ఫిర్యాదుతో 420, 467, 468, 471 సహా పలు సెక్షన్ల కింద ఈనెల 21న సీబీఐ కేసు నమోదు చేసింది. తెలంగాణకు చెందిన ముగ్గురు, ఏపీకి చెందిన ఇద్దరు ఫారెన్ గ్రాడ్యుయేట్లను సైతం ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. బిహార్ మెడికల్ కౌన్సిల్ నుంచి రిజిస్ట్రేషన్ నంబర్ సర్టిఫికెట్ పొందిన వరంగల్ కాజీపేటకు చెందిన గుడిమళ్ల రాకేష్ కుమార్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నుంచి రిజిస్ట్రేషన్ నంబర్ పొందిన చేవెళ్లకు చెందిన సితాలె శ్రీనివాసరావు, రాజస్థాన్ మెడికల్ కౌన్సిల్ నుంచి రిజిస్ట్రేషన్ నంబర్ పొందిన బాగ్ లింగంపల్లికి చెందిన బొమ్మిరెడ్డి హరికృష్ణారెడ్డి, బిహార్ మెడికల్ కౌన్సిల్ నుంచి నకిలీ సర్టిఫికెట్ పొందిన విశాఖపట్నంకు చెందిన గొర్ల వెంకట్ రాజా వంశీ, విజయవాడ కొత్త పేటకు చెందిన మారుపిళ్ల శరత్ బాబును ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. నకిలీ సర్టిఫికెట్లు పొందిన వారి ఇళ్లలో, జారీ చేసిన ఆయా మెడికల్ కౌన్సిల్‌లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాలు చేసి పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మొత్తం దేశ వ్యాప్తంగా 15 మెడికల్ కౌన్సిళ్ల పేర్లను సీబీఐ ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచింది. అర్హత లేకున్నా నకిలీ మెడికల్ కౌన్సిళ్ల సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులు ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నట్లు సీబీఐ గుర్తించింది.

# మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి చంద్రబాబు పరామర్శ

**కందుకూరు:** నెల్లూరు జిల్లా కందుకూరు తెదేపా సభలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలను తెదేపా అధినేత చంద్రబాబు పరామర్శించారు. ఓగూరులో తెదేపా కార్యకర్త గడ్డం మధు మృతదేహం వద్ద ఆయన నివాళులర్పించారు. అనంతరం అతడి కుటుంబాన్ని చంద్రబాబు ఓదార్చారు. బాధిత కుటుంబాలకు తెదేపా అండగా ఉంటుందని ఆయన ధైర్యం చెప్పారు. మీరు అనాథలు కాదని.. తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ఆ తర్వాత మధు కుటుంబానికి చంద్రబాబు ఆర్థికసాయాన్ని అందజేశారు.హొరూ.15లక్షల చెక్కుతో పాటు రూ.1.50లక్షల నగదును కుటుంబసభ్యులకు అందించారు. పార్టీ తరపున మొత్తం రూ.23లక్షల ఆర్థికసాయాన్ని తెదేపా



ప్రకటించిన విషయం తెలిసిందే. మిగిలిన మొత్తాన్ని త్వరలోనే ఆ పార్టీ నేతలు అందజేయనున్నారు. మరోవైపు కందుకూరు ఘటనలో మృతిచెందిన 8 మంది కార్యకర్తలకు తెదేపా ముఖ్యనేతలు నివాళులర్పించారు. తెదేపా కేంద్ర కార్యాలయంలోహొఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు తదితరులు అంజలి ఘటించారు. బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.



వి న్యూస్



# నేపాళంలో కొత్త భూపాలం?

పెళ్ళిలో నాగవల్లి నాటి మాట సదస్యానికి ఉంటుందా?! నేపాల్‌కు కొత్త ప్రధానిగా కొలువు తీరిన పుష్పకమల్ దహల్ (ప్రచండ)ను చూస్తే ఆ జాతీయమే గుర్తొస్తుంది. ఎన్నికల్లో చెట్టపట్టాలేసుకు తిరిగిన 5 పార్టీల కూటమిని ఫలితాలొచ్చాక గాలికి వదిలేసి, అప్పటి దాకా తాను విమర్శించిన వారితో కలసి ఆయన అధికారంలోకి రావడం అలానే ఉంది. 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ –మావో యిస్ట్ సెంటర్' (సీపీఎన్–ఎంసీ) నేత ప్రచండ ఈ ఎన్నికల ముందు మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా నేతృత్వంలోని నేపాలీ కాంగ్రెస్‌తో తిరిగారు.

తీరా అధికారం కోసం తన బద్ధశత్రువైన మరో మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీతో చేతులు కలిపారు. ఓలీ సారథ్య 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్– ఐక్య మార్క్సిస్ట్–లెనినిస్ట్' (సీపీఎన్–యూఎంఎల్)తో పాటు పలు చిన్నాచితకా పార్టీలతో కలసి అధికారం పంచుకుంటున్నారు. ఏ ప్రభుత్వమూ పూర్తికాలం అధికారంలో ఉండదన్న అపకీర్తిని మూటగట్టుకున్న నేపాల్‌లో ఈ అవసరార్థ అధికార కూటమి ఎన్నాళ్ళుంటుందో తెలీదు కానీ చైనా అనుకూల ప్రచండ, దేవ్‌బా ద్వయం వల్ల భారత్ అప్రమత్తం కాక తప్పని పరిస్థితి.హొ

68 ఏళ్ళ ప్రచండ 13 ఏళ్ళు అజ్ఞాత జీవితం గడిపారు. 1996 నుంచి 2006 వరకు సాగిన సాయుధ తిరుగుబాటుకు ప్రచండే సారథి. 2006 నవంబర్‌లో సమగ్ర శాంతి ఒప్పందంపై సంతకంతో ఆ తిరుగుబాటు కథకు తెరపడింది. దశాబ్ద కాలపు తిరుగుబాటుకు స్వస్తి చెప్పి, సీపీఎన్ –ఎంసీ ప్రశాంత రాజకీయాల పంథాను అనుసరించడం మొదలుపెట్టాక ఆయనా ప్రధానస్రవంతి రాజకీయాల్లోకి వచ్చారు. ఈ విప్లవ వీరుడు ప్రధాని పీఠం అధిష్ఠించడం ఇది ముచ్చటగా మూడో సారి.

దేవ్‌బా సారథ్య నేపాలీ కాంగ్రెస్ ఈసారి ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు సాధించింది గనక అదే పగ్గాలు పడుతుందనీ, దేవ్‌బా, ప్రచండలు పదవిని పంచుకుంటారనీ అంతా అనుకున్నారు. కానీ, ప్రధానిగా తొలి విడత ప్రచండకు ఇవ్వడానికి దేవ్‌బా తటపటాయించడంతో తేడా వచ్చింది. అదే అదనుగా ఓలీ చాణక్యతంత్రంతో ప్రచండను తన వైపు తిప్పుకోవడం రాజకీయ చాతుర్యం.

నిజానికి, 275 స్థానాల ప్రజాప్రతినిధుల సభలో ప్రచండ నాయకత్వంలోని సీపీఎన్–ఎంసీ ఈ ఎన్నికల్లో గెలిచింది 32 సీట్లే. అయితే, ఓలీ సారథ్యంలోని సీపీఎ–యూఎంఎల్ (78) కాక మరో అయిదు పార్టీలు మద్దతు నిచ్చాయి. అలా ప్రచండకు 165 మంది సభ్యుల అండ దొరికింది. బద్ధ శత్రువులుగా ఎన్నికల్లో పోరాడిన ప్రచండ, ఓలీలు ఫలితాలొచ్చాక ఇలా కలసిపోతారనీ, వంతుల వారీగా ప్రధాని పీఠం పంచుకొనేలా అవగాహన కుదుర్చుకుంటారనీ ఎవరూ ఊహించలేదు. ఇది ఓటర్లకూ మింగుడుపడని విషయం. ఇవన్నీ నేపాల్ అంతర్గత రాజకీయాలు. అక్కడ ఏ పార్టీలో, ఎవరు ప్రధాని కావాలనేది అక్కడి పార్టీల, ప్రజల ఇష్టం.

ఆ ప్రధానులూ, ప్రభుత్వాలూ పూర్తికాలం అధికారంలో లేకుంటే అది ఆ దేశానికి నష్టం. కాకపోతే, రాచరికం నుంచి ప్రజాస్వామ్యానికి మారిన ఈ హిమాలయ పొరుగుదేశపు బాగోగులు, దోస్తీ భౌగోళిక–రాజకీయాల్లో భారత్‌కు కీలకం. అధికారమే లక్ష్యంగా 2 కమ్యూనిస్ట్‌పార్టీ గ్రూపుల నేతలూ దగ్గరవడానికి చైనాతో సాన్నిహి త్యంతో పాటు ఓలీ అంటే సానుకూలత ఉన్న నేపాల్ ప్రెసిడెంట్ విద్యాదేవి కూడా కారణమం టారు. ఏమైనా దీంతో నేపాల్‌తో బంధాల్లో చైనాదే పైచేయనే అభిప్రాయం సహజమే.

కొత్త ప్రధాని ప్రచండ ఏనాడూ భారత్‌కు సానుకూల వ్యక్తి కాదు. పైపెచ్చు ఆయన మనసంతా చైనా మీదే. కాక పోతే, క్రితంసారి ఆయన పదవిలో ఉన్నప్పుడు భారత్ పట్ల సదా సానుకూలత చూపే నేపాలీ కాంగ్రెస్‌తో పొత్తులో ఉన్నారు. కాబట్టి కథ నడిచిపోయింది. కానీ, ఈసారి చైనా వైపు మొగ్గే ఓలీతో కలసి అధికారం పంచుకుంటున్నారు గనక రానున్న రోజులు భారత్‌కు ఎలా ఉంటాయన్నది ప్రశ్న. అలా చూస్తే ప్రపంచంలో ఒకప్పటి ఏకైక హిందూరాజ్యాన్ని అక్కున చేర్చుకోలేకపోవడం ఇక్కడ హిందూ ఆధిక్యవాదాన్ని పరోక్షంగా ప్రవచిస్తున్న పాలకుల దౌత్య వైఫల్యమని కొందరి విమర్శ.

అయితే, పదవి చేపట్టిన ప్రచండను ముందుగా మోదీనే అభినందించడం విశేషం. గతంలో ఓలీ అధికారంలో ఉండగా మోదీ రెండుసార్లు నేపాల్‌కెళితే, ఆయన రెండుసార్లు భారత్‌కు వచ్చారు. కింగ్‌మేకర్ ఓలీ నేతృత్వ పార్టీ కూడా తాము భారత్ కన్నా చైనాతో బంధానికే మొగ్గుతామనే భావనను తొలగించేందుకు ప్రయత్నిస్తోంది.

భారత, చైనాల పట్ల నేపాల్ వైఖరిలో పెద్ద మార్పేమీ ఉండదనీ, భారత్‌తో 'సంతులిత, విశ్వసనీయ' సంబంధాలు నెరుపుతామనీ అంటోంది. కానీ, ఓలీ గద్దెపై ఉన్నప్పుడే వివాదాస్పద ప్రాంతాలను నేపాల్‌లో భాగంగా చూపుతూ కొత్త రాజకీయ పటాన్ని జారీ చేయడం, చకచకా పార్లమెంట్ ఆమోదముద్ర వేయడం అంత తేలిగ్గా మర్చిపోలేం.

ఆరేళ్ళు పనిచేసి, అర్ధంతరంగా చైనా వదిలేసిన రెండు జలవిద్యుత్ ప్రాజెక్టులను ఈ ఏడాదే భారత్ చేపట్టింది. మునుపటి దేవుబా సర్కార్ వాటిని భారత్‌కు కట్టబెట్టింది. అప్పట్లో ఓలీ దాన్ని వ్యతిరేకించారు. ఇప్పుడు ఓలీ భాగస్వామిగా కొత్త ప్రభుత్వం వచ్చేసరికి, వాటి భవిత ప్రశ్నార్థకమే. పైగా, కొత్త సర్కార్ రాగానే చైనా రకరకాల ప్రాజెక్టులతో నేపాల్‌లో కాలూనేందుకు ఉరకలేస్తోంది.

నేపాల్ – చైనా సరిహద్దు రైల్వేలైన్ అధ్యయనానికి నిపుణుల బృందాన్ని మంగళవారమే పంపింది. ఈ పరిస్థితుల్లో భారత్ చొరవ చూపాలి. ప్రాజెక్టులే కాక విద్య, వైద్యం, పర్యావరణం లాంటి అనేక అంశాల్లోనూ ప్రజాస్వామ్య గణతంత్ర భారత్‌తో సన్నిహిత భాగస్వామ్యమే నేపాల్‌కు దీర్ఘకాలంలో లాభమని నచ్చజెప్పగలగాలి. ఒక్క నేపాల్‌కే కాదు... వ్యూహాత్మకంగా మనకూ అది ముఖ్యం!

# వినియోగదారుడు విజయం ..

**(వి న్యూస్ మచిలీపట్నం):** విదేశీ ప్రయాణం ఇన్సూరెన్స్ నష్టపరిహారం చెల్లించడంలో విఫలమైన ఇన్సూరెన్స్ కంపెనీని 1,40,000 నష్టపరిహారం వినియోగదారుడికి చెల్లించాలని ఆదేశిస్తూ కృష్ణాజిల్లా వినియోగదారుల జిల్లా కమిషన్ అధ్యక్షులు చింతలపూడి కిషోర్, సభ్యులు నందిపాటి పద్మా రెడ్డి, రాయల శ్రీలక్ష్మి గురువారం తీర్పు చెప్పారు. మచిలీపట్నం లిఅర్బన్ బ్యాంక్ అధ్యక్షులు పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు లి 2017 సెప్టెంబర్ నెలలో మానస సరోవరం యాత్రకు వెళ్లారు. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారు విదేశా యాత్రలు కోసం పెట్టిన ఇన్సూరెన్స్ పాలసీని వినియోగదారుడు పల్ల పోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు కొనుగోలు చేశారు. మానస సరోవర యాత్రలో గుర్రంపై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు గుర్రంపై పడిపోయిన వినియోగాదరుడుకి దెబ్బలు తగిలి చేతికి ఫ్రాక్చర్ అయింది. అనుకోని ప్రమాదం వలన తన యాత్రను ముందుగానే ముగించుకుని ఇండియా తిరిగి వచ్చిన వినియోగదారుడు విజయవాడ మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చేరి ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. అయితే విదేశాల్లో జరిగిన ప్రమాదానికి తగిన ఆధారాలు లేవంటూ ఇన్సూరెన్స్ క్లెయిమ్ మీకు రాదు అని యునైటెడ్ ఇండియా అధికారులు తెలియపరిచారు. తన వద్ద గల సాక్షాదారాలతో వినియోగదారుడు 2018లో మచిలీపట్నంలోని జిల్లా వినియోగదారుల కమిషన్ లో రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలంటూ కేసు దాఖలు చేశారు. జిల్లా వినియోగదారుల కమిషన్ వినియోగ వారికి అనుకూలంగా తీర్పు చెప్పింది. కమిషన్ తీర్పు ప్రకారం యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారు వినియోగదారుడుకి 80,049 రూపాయలను 2018 జనవరి 24 నుండి 9% వడ్డీతో మరియు 50,000 మానసిక వేద కలిగించినందుకు, లిటిగేషన్ కోర్టు ఖర్చుల కింద 10,000 తీర్పు చెప్పిన 30 రోజుల్లో చెల్లించాలంటూ వినియోగదారుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. వినియోగదారుడు తరపున న్యాయవాది లంకిశెట్టి బాలాజీ కేసు వాదించారు.

# ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనము వర్తింపుకు అంగీకరించిన ప్రభుత్వం

## - ఏఐటియుసి అనుబంధ సంఘం అధ్యక్షులు ఓబులేసు హర్షం

**(విన్యూస్, విజయవాడ):** డిసెంబర్ 29న ఏపీయమ్‌డిసీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వెంకట రెడ్డి గారితో ఏపీయమ్‌డిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మరియు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి మురళి మరియు హెడ్ ఆఫీస్ లో పనిచేయు సిబ్బంది జరిపిన చర్చలలో యాజమాన్యం ఏపీయమ్‌డిసీ సంస్థ యందు (మంగంపేట,విజయవాడ హెడ్ ఆఫీస్, చీమకుర్తి) పనిచేయు మొత్తం ఔట్సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం వారు పనిచేస్తున్న డిజిగ్నేషన్ ( హెూదా) కొనసాగిస్తూ అమలు చేయడానికి అంగీకరించినందుకు ఓబులేసు హర్షం ప్రకటించారు.

2022 ఫిబ్రవరి 4న జరిగిన అగ్రిమెంట్ ప్రకారం మంగంపేట బ్రాంచ్ లో ఉన్న



707 మందికి వారి వారి రిజిగ్నేషన్ ప్రకారం కాక అందరిని యమ్ టీ 1,యమ్ టీ 2 గా విభజించి ఇచ్చేదాన్ని సరిదిద్ది అసిస్టెంట్ గ్రేడ్ 2 కింద ఏ ఏ హెూదా కింద పని చేస్తున్నారో వారందరికీ డిజిగ్నేషన్ను ప్రోటెక్ట్ చేస్తూ సమాన పనికి సమాన వేతనంగ్రేడ్ ప్రకారం ఇవ్వడానికి, అలాగే 20 22 ఫిబ్రవరి 4న జరిగిన అగ్రిమెంటును హెడ్ ఆఫీస్ లో ఉన్న 175 మంది చీమకుర్తిలో పనిచేస్తున్న 55 మంది కార్మికులకు కూడా వర్తించి అమలు చేయుటకు ఎండి అంగీకరించారు. దీనితోపాటు ప్రాఫిట్ షేరు 1% లెక్కన 30 వేల రూపాయలకు తగ్గకుండా నూతన సంవత్సరం కానుకగా ఇవ్వటానికి అంగీకరించారు. ఇది కార్మికుల సంఘటిత పోరాటానికి విజయమని ఓబులేసు తెలిపారు.రాష్ట్రంలో మొదటి సంస్థగా ఏపీయమ్‌డిసీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం గొప్ప విజయంగా ఏఐటియుసి భావిస్తున్నది.

# విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేద్దాం

## - ఫలితాలలో జిల్లాను అగ్రగామిగా నిలుపుద్దాం

## - జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు

**(విన్యూస్, విజయవాడ):** విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి ఫలితాలలో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆయన కార్యాయలంలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో ఉత్తమ ఫలితాలను సాధించి, జిల్లా అగ్రస్థానంలో నిలిచేందుకు నూతన సంవత్సరం నాంది పలకాలన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రణాళిక బద్దంగా ఉపాధ్యాయులు ముందుకు వెళితే లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు. ప్రభుత్వం




విద్యా రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతుందని ఎన్నడు లేని విధంగా పాఠశాలలో కళాశాలలో పూర్తి మౌలిక వసతులను ఆధునాతన బోధన విధానాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యా బోధన అందించేలా సంఘ సభ్యులు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

డైరీ ఆవిష్కారణలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్‌పి మనోహరకుమార్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ. సుందరయ్య, గౌరవ అధ్యక్షులు యం శ్రీనివాస్, కార్యదర్శి యం శ్రీనివాస్, అడిట్ కమిటీ మెంబర్ ఏ గోపాలకృష్ణ, నగర అధ్యక్షులు అనంత్‌కుమార్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్' అఖిల భారత మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

**(వి న్యూస్ మచిలీపట్నం):** 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్' 26వ అఖిల భారత మహాసభ 2023, జనవరి 8 నుండి 11 వరకు కలకత్తా మహానగరంలో జరుగుతున్నది. దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇన్సూరెన్స్ ఉద్యోగులు పాల్గొంటున్న ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ, మహాసభలకు సంబంధించిన గోడపత్రికను ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద ఆవిష్కరించటం జరిగింది. మహాసభలను జయప్రదం చేయడానికి జరుగుతున్న కృషిని, ఏర్పాట్లను తెలియపరచడానికి ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ఆల్ ఇండియా మహాసభల నేపథ్యాన్ని వివరించారు. ఇన్సూరెన్స్ రంగంలో జరుగుతున్న పరిణామాలను, బీమా రంగంలో విదేశీ



ప్రత్యక్ష పెట్టుబడుల అనుమతించటం, ఎల్బీసి లో ప్రభుత్వరంగం వాటాల ఉపసంహరణ నిర్ణయం. జీవిత బీమా జాతీయీకరణ చట్టానికి సవరణలు వంటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాట కార్యాచరణ వంటి అంశాలను ఈ మహాసభలు నిర్ణయిస్తారని పేర్కొన్నారు. సంయుక్త కార్యదర్శి వి.వి.కె. సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవటం, అధిక ధరలను అరికట్టడం, నిరుద్యోగితను తగ్గించడం వంటి వివిధ అంశాలను చర్చించి తీర్మానాలను ఆమోదించనున్నారని పేర్కొన్నారు. యూనియన్ సంయుక్త కార్యదర్శి డా? సిహెచ్. కళాధర్ మాట్లాడుతూ, బీమా పరిశ్రమలో పెండింగ్లో ఉన్న 30% ఫ్యామిలీ పెన్షన్లో పెంపుదల, వేతన సవరణ, రిక్రూట్మెంట్ వంటి తదితర అంశాలపై మహాసభలో నిర్ణయాలు, తీర్మానాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ వాల్పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె. సుధాకర్, వి. ఫణీంద్ర, ఎస్.కె.రహీముద్దీన్,కె. భాస్కర రావు, టి. చంద్రపాల్, ఎన్.ఎమ్.కె. ప్రసాద్, ఎల్. రాజశేఖర్, వి.ఆర్.ఎన్. ఠాగూర్ తదితరులు పాల్గొని ఆల్ ఇండియా మహాసభ వివరాలను తెలియపరిచారు.

# రాజ్యాంగాన్ని కాపాడటానికి ప్రజాస్వామిక వాదులు కలిసి రావాలి

## - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు
## - సీపీఐ చేపట్టిన 'చలో రాజ్‌భవన్' కార్యక్రమాన్ని భగ్నం చేసి పోలీసులు
## -మార్గమధ్యలో అరెస్టు చేసి స్టేషన్ తరలింపు
## - సీపీఐ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం

**(విన్యూస్, విజయవాడ):** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీపీఐ రాష్ట్ర సమితి గురువారం చేపట్టిన 'చలో రాజభవన్' కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. విజయవాడలోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం దాసరి భవన్ నుంచి ర్యాలీగా బయలుదేరిన నాయకులు మార్గమధ్యలో నిలువరించారు. ఈ పరిస్థితిలో సీపీఐ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరగటంతో ఉద్రిక్తత నెలకొంది. సీపీఐ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి వ్యాన్‌లో ఎక్కించారు. చలో రాజభవన్ కార్యక్రమం సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఫెడరలిజం కాపాడాలని, గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలనే డిమాండ్‌తో భారతదేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాల హక్కులను గౌరవించటం లేదన్నారు. రాష్ట్రాలు తీసుకునే నిర్ణయాలను కించపరుస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన ప్రత్యేక హెూదా ఇవ్వకుండా విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ వెళ్లి రిక్వెస్ట్ చేస్తున్నా మన రాష్ట్రానికి అనుకూలంగా చేయటం లేదన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వాలను పడగొటటమే పని పెట్టుకుని. ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. మెజార్టీ లేకపోయినా బీజేపీ ప్రభుత్వాలను అధికారంలోకి తీసుకువస్తున్నారని చెప్పారు. తొమ్మిది రాష్ట్రాల్లో ఈ రకమైన ఫిరాయింపుల ద్వారా ప్రభుత్వాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు అడ్డగా గవర్నర్ వ్యవస్థను వినియోగించుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ, తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్ వంటి అన్ని రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాలను బెదిరించే స్థాయికి వారు చేరుకున్నారని విమర్శించారు. అందుకే గవర్నర్ వ్యవస్థను రద్దు చేయటం, ఫెడరలిజం వ్యవస్థను రక్షించటం, , రాష్ట్రాల హక్కులను గౌరవించటం మొత్తంగా రాజ్యాంగాన్ని కాపాడాలనే తమ ఉద్దేశ్యం అన్నారు. అందుకోసం




తాము చేపట్టిన ఉద్యమంలో ప్రజాస్వామిక వాదులు ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైన కేంద్రం దిగివచ్చిన ఫెడరలిజం కాపాడాలని, రాజ్యాంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్ మాట్లాడుతూ గవర్నర్‌లుగా నియమించబడే వారు మేథావులై ఉండాలి, ఏదైనా రంగంలో నిష్ణాతులై ఉండాలి అన్నారు. రాజకీయ నిరుద్యోగులను నియమించుకోవటానికి గవర్నర్ వ్యవస్థ ఉపయోపగపడుతుందని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ సరిగా లేదని పోలీసులు కూడా తీరు మార్చుకోవాలన్నారు.

సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన గవర్నర్ వ్యవస్థ ఫక్తు రాజకీయంగా వ్యవస్థగా మారిందని ఆరోపించారు. రాష్ట్రాల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలను అస్థిర పర్చటం ద్వారా తన రాజకీయ విధానాలను, ఫక్తు ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను అమలు పర్చేలా గవర్నర్ వ్యవస్థ ఉందన్నారు. రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా ఉన్న ఈ గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫెడరల్ ప్రభుత్వాన్ని రక్షించాలని కోరారు. అనంతరం హనుమాన్‌పేటలోని దాసరిభవన్ నుండి ప్రదర్శనగా జిల్లా జైలు వరకు వెళ్ళిన నాయకులు, కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేసి గవర్నర్‌పేట పోలీసుస్టేషన్‌కు తరలించడమైనది. అరెస్టు అయిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ, ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్, సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణరావు, దుగ్గిరాల సీతారావమ్మ, ప్రజానాట్య మండలి నగర అధ్యక్షులు ఎస్.కె.నజీర్, కార్యదర్శి దోనేపూడి సూరిబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు, 6వ డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు 30వ డివిజన్ కార్యదర్శి ఎం.రవికుమార్, మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సు భారతి, నాయకులు తమ్మిన దుర్గ, నీలాపు భాగ్యలక్ష్మి ఉన్నారు.

# జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం.- జిల్లా ఎస్పీ పి జాషువా

## - మహిళలు, చిన్నారులు, బలహీనవర్గాల భద్రత దిశగా అడుగులు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అరాచక శక్తులపై ఉక్కుపాదం. - మత్తు పదార్థాల వినియోగం, రవాణాను కృష్ణా జిల్లా నుండి పూర్తిగా తరిమికొట్టేలా ప్రత్యేక కార్యాచరణ




**(వి న్యూస్ మచిలీపట్నం):** జిల్లా ఎస్పీపి జాషువా ఆధ్వర్యంలో 2022 సంవత్సరం కృష్ణాజిల్లా పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాలు, అవలంబించిన విధివిధానాలు జిల్లాకు మంచి సత్ఫలితాలు అందించాయి. రాజమార్గ వే రాజమార్గంగా నిర్వహించిన లోక్ అదాలత్ నందు అత్యధిక కేసులను రాజాచేయడం ద్వారా రాష్ట్రంలోనే కృష్ణా జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. నాటు సారాను తయారు చేస్తూ వారి కుటుంబాలను చిద్రం చేసుకుంటున్న వారికి ప్రత్యామ్నాయ జీవనోపాది కల్పన, సామాన్య ప్రజలకు చేరువై దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెను వెంటనే పరిష్కారం చేయడం, నిరాశ్రయులైన వృద్ధులకు అండగా ఉంటూ, సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తూ స్పందన కార్యక్రమ నిర్వహణ, రహదారి ప్రమాదాల నియంత్రణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు. జాతీయ రహదారుల వెంబడి హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, రహదారి భద్రతా ప్రమాణాలు పాటించని వారిపై కేసులు నమోదు. పోలీస్ అధికారుల పర్యవేక్షణలో సచివాలయ మహిళా పోలీస్ ద్వారా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కుటుంబాల వద్దకే వెళ్లి వారి కుటుంబంలో ఉన్న సమస్యలను తెలుసుకోవడం, వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేయడం, జిల్లాలో నేరాలను నియంత్రించేందుకు నేర చరిత్ర కలిగిన రౌడీ షీటర్ల పై నిరంతర నిఘాను ఏర్పాటు చేసేందుకు వీలుగా సర్వేలెన్సు ఆన్ షీట్ హోల్డర్స్ కార్యక్రమం ఏర్పాటు, చొరబాటుదారులు ఎవరు జిల్లాలోకి ప్రవేశించకుండా సముద్ర తీరం వెంబడి నిరంతర గస్తీ ఏర్పాటు చేయడం, తాళం వేసి ఉన్న ఇళ్లను ఎరగా చేసుకుని నేరాలకు పాల్పడే వారిని నియంత్రించడం కోసం సర్వేలెన్సు ఓవర్ ద లాక్డ్ హౌసెస్ కార్యక్రమం ఇలా ఒకటి కాదు అనేక కార్యక్రమాలు వినూత్నంగా చేపడుతూ కృష్ణాజిల్లా ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం రూపొందించిన దిశ యాప్ ను కేవలం మహిళలు మాత్రమే కాకుండా పురుషులు కూడా తమ యొక్క ఫోన్లో డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి రికార్డు స్థాయిలో దిశ యాప్ డౌన్లోడ్ చేయించి మహిళలకు భరోసా అందిస్తున్నారు. నేటి కాలంలో పెరుగుతున్న వైట్ కాలర్ నేరాల నియంత్రణకు కృషి చేయడమే కాక, ఎవరు మోసపూరిత లోన్ యాప్ల బారినపడి వారి జీవితాలను నాశనం చేసుకోకుండా చూస్తూ, కారకులైన వారిని అదుపులోనికి తీసుకొని కేసులు నమోదు చేసి ప్రజల్లో ధైర్యం నింపారు. కేవలం ఇవి మాత్రమే కాకుండా జిల్లా ఎస్పీ బాధ్యతలు తీసుకున్న నాటి నుండి జిల్లా పోలీస్ శాఖను ఒక గాడిలోకి తీసుకువచ్చి, నేరాలు తగ్గించేందుకు, జరిగిన నేరాల చేదనకు చురుగ్గా నిర్ణయాలు తీసుకొని, ఎంతటి నేరాన్ని అయినా ఇట్టే పసిగట్టి, ఏ మాత్రం ఆధారం లభించని కేసులను సైతం తక్కువ సమయంలోనే ఛేదించి రాష్ట్ర పోలీస్ శాఖలో కృష్ణాజిల్లా కు సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేశారు. డైల్ 112 వ్యవస్థను బలోపేతం చేసి ఆపద అనే మాట వినపడగానే తక్షణమే పోలీస్ సేవలు అందించేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించారు. ఇలా పలు రకాలైన సేవలను జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలకు అందిస్తూ వారి సమస్యకు తక్షణమే పరిష్కారం దొరుకుతుంది అనే నమ్మకాన్ని ప్రజల్లో తీసుకువచ్చారు కృష్ణాజిల్లా పోలీసులు.


**V స్మార్ట్ యాడ్స్**

**Insurance**

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**LOANS**

HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
-----------
సంప్రదించండి 9848667347

**LOANS**

పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**మస్కిటో డోర్స్&విండోస్**

చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: **చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్** గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**తక్కువధరకే ప్రకటనలు**

ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**LOANS**

BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

**అమ్మబడును**

మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం










**వంట మనిషి కావలెను**

మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205








# కందుకూరు సంఘటన దురదృష్టకరం - బొల్లా వెంకన్న, వడ్డెల్లి సాంబశివరావు




**(వి న్యూస్ బంటిమిల్లి):** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన లో కందుకూరు సభలో జరిగిన తొక్కిసలాట లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరణించడం దురదృష్టకరం, సైనికుల లాంటి కార్యకర్తలు మరణం పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొల్లా వెంకన్న అన్నారు. మృతుల కుటుంబ లకు నారా చంద్రబాబు నాయుడు పార్టీ తరపున 15 లక్షలు, పార్టీ నాయకులు తరపున 8లక్షలు మొత్తం 23 లక్షలు ఆర్థిక ఆర్థిక సహాయం అందించడమే కాకుండా ప్రమాద బీమా తరపున 2 లక్షలు మృతుల కుటుంబాలకు ఆదుకోవడానికి అనేక విధాలు గా ప్రకటించడం, భారత ప్రధాని నరేంద్ర మోడీహొ స్పందించి జాతీయ విపత్తు నిధుల నుంచి 2 లక్షల సహాయం అందించడం అభినందనీయం అని బొల్లా వెంకన్న అన్నారు. మృతులకు అఖిల భారత ఎంటర్ అభిమాన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకన్న ఉపాధ్యక్షులవడ్డేల్లి సాంబశివరావు వారికి సంతాపం తెలియజేశారు.

# కందుకూరు సభలో తొక్కిసలాటలో మరణించిన తెలుగు దేశంపార్టీకార్యకర్తలకు అశ్రునివాళి...



**(వి న్యూస్ అవనిగడ్డ ):** ఉమ్మడి నెల్లూరు జిల్లా కందుకూరులో నిన్న జరిగిన లి"ఇదేం ఖర్మ "మన రాష్ట్రానికి కార్యక్రమంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షోలోజరిగిన అపశృతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు 8 మంది మరణించారు. గురువారం ఉదయం , తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో అవనిగడ్డ టీడీపీ కార్యాలయంలో అమరులైన తెలుగుదేశం పార్టీ పసుపు సైనికుల వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించాము... గాయపడినవారంతా త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈదుర్ఘటనతోనారాచంద్రబాబునాయుడు తమ పర్యటన రద్దుచేసుకొని మృతుల కుటుంబాలను,క్షతగాత్రులనుపరామర్శించి చనిపోయిన ఒక్కొక్కరికి 15 లక్షలుఆర్థికసహాయంచేస్తూ, పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరికి తోచినంత వారు ఇస్తూ ఉన్నారు.. వారి బిడ్డలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటామని దైర్యం చెప్పి, వారి పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూల్లో చదివిస్తానని భరోసా ఇచ్చిన, నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు, ఈరోజు కూడా ప్రతి ఒక్క మృతుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అంత్యక్రియల్లో పాల్గొన్న నారా చంద్రబాబు నాయుడుహొ. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు...

# టిడిపి కార్యకర్తలకు ఘన నివాళి.




**(వి న్యూస్, కైకలూరు) :** స్థానిక కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, ఈనెల 28 తేదీన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన కందుకూరు సభలో, ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల చిత్రపటాలకు, స్థానిక టిడిపి ఇన్చార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే జయ మంగళ వెంకటరమణ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విధమైన దురదృష్టకర సంఘటన జరగడం ఎంతో బాధను కలిగించిందని, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబ సభ్యులకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నియోజవర్గం నాలుగు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్లలో ప్రత్యేక పోస్టల్ కవరు ప్రారంభోత్సవం




**(వి న్యూస్. పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోనిబాలాజీ కెమికల్ ఫ్యాక్టరి పోస్టల్ శాఖ ప్రత్యేక కవర్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం స్థానిక పోస్టా ఆఫీస్ శాఖ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ సూపర్నెంట్ పి వెంకటస్వామి, బాలాజీ కెమికల్ ఫ్యాక్టరీ వ్యవస్థాపకులు ఆంజనేయులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ కెమికల్ ఫ్యాక్టరీ చైర్మన్ భువనాసి ఆంజనేయులు పేరుతో ఏర్పాటుచేసిన ప్రత్యేక పోస్టల్ కవర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి మాట్లాడుతూ పోస్టల్ శాఖ ద్వారా ప్రత్యేక కవర్ ను ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పిడుగురాళ్ల పట్టణంలోని బాలాజీ కెమికల్ ఫ్యాక్టరీ సిల్వర్ జూబ్లీ సందర్భంగా బాలాజీ కెమికల్ ఫ్యాక్టరీ కి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్న తలంపుతో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పోస్టల్ కవర్ ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు . ఈ ప్రత్యేక కవర్ పై బాలాజీ కెమికల్ ఫ్యాక్టరీ చరిత్ర, అడ్రస్, బాలాజీ కెమికల్ ముద్ర, చైర్మన్ బొమ్మ తో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రత్యేక పోస్ట్ కవర్ ను దేశ స్థాయిలో పోస్టల్ శాఖకు చెందిన గాలరీ లో ప్రదశించడం జరుగుతుందన్నారు. ఈ గాలరీ దేశవ్యాప్తంగా గొప్ప,గొప్ప వ్యక్తులు, సంస్థలకు చెందిన వాటి సరసన ఈ ప్రత్యేక కవర్ ను ఉంచడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజలు తమ దైనందిన జీవితంలో పోస్టా ఆఫీస్ యొక్క సేవలు వినియోగించుకోవాలన్నారు. గతంలో వివిధ వ్యవస్థలు, వ్యక్తులు, సమాచార, లావాదేవీలు జరిపేందుకు పోస్టా ఆఫీస్ కీలకంగా పని చేసిందన్నారు. అయితే ప్రస్తుతం సాంకేతిక అభివృద్ధిలో పేను మార్పులు వచ్చిన తరుణంలో ఉత్తర ప్రత్యుత్తరాలు కొంత కొంతమేర తగ్గిన మాట వాస్తవమే అన్నారు. దీనిని అధిగమించేందుకు పోస్టల్ శాఖ అనేక అధునాతన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బ్యాంక్ సేవలు, విధులకు సుమారుగా సమానంగా పోస్ట్ ఆఫీస్ లో కూడా లావాదేవీలు , భీమా ,ఆధార్ తదితర సేవలను నిర్వహిస్తుందన్నారు. కాబట్టి ప్రజలు పోస్ట్ ఆఫీస్ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ముందుగా బాలాజీ కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పోస్ట్ ఆఫీస్ శాఖ ఆధ్వర్యంలో బాలాజీ కెమికల్స్ ఫ్యాక్టరీ చైర్మన్ భవనాసి ఆంజనేయులు ఫోటో తో రూపొందించిన ప్రత్యేక కవర్ ను విడుదల చేసారు. అలాగే భవానాసి ఆంజనేయులు నీ దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. పోస్టల్ శాఖ ద్వారా ప్రత్యేక కవర్ ను ఏర్పాటు చేసుకునే అవకాశం కేవలం కొన్ని సంస్థలు, ప్రాచుర్యం పొందిన వ్యక్తులకు మాత్రమే లభిస్తుంది. అలాంటిది మన పిడుగురాళ్ల పట్టణంలో ఈ కార్యక్రమం జరగటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో భవనాసి ఆంజనేయులు బాలాజీ సెమ్, పి వెంకటస్వామి పోస్టల్ సూపర్నెంట్ , ఏ శివన్ ఏ.పి.పి. బి మేనేజర్ , జి శ్రీనివాస్ ఎ.యస్.పి, భవనాసి నరసింహారావు, ఎస్ శ్రీనివాసులు, బి రమణ నాయక్ స్థానిక పోస్టు మాస్టర్ తదితర పెద్దలు పాల్గొన్నారు.

# మంట కలిసి పోతున్న మానవత్వం

## - వృద్ధురాలిని పండిట్ నెహ్రూ బస్టాండులో వదిలేసిన వైనం



**(వి న్యూస్ విజయవాడ):** మానవత్వం మంటగలిసి పోతుంది. ఆమె జన్మనిచ్చిన వారు మనుషులే కానీ రాక్షసునిగా మారుతున్నారు.ఓ వృద్ధురాలిని విజయవాడ లో పండిట్ నెహ్రూ బస్టాండులో వదిలేసిన కుటుంబ సభ్యులు మెల్లగా జారుకున్నారు. గురువారం జరిగిన ఈ సంఘటన చూరులను హృదయాలకు కలసివేచింది. అన్నపూర్ణమ్మ అనే వృద్ధురాలిని మచిలీపట్నం నుండి తీసుకువచ్చి బస్టాండ్లో 54 ప్లాట్ ఫారం వద్ద వదిలేసి వెళ్లిపోయారు. వయసు (80 )అక్కడ వారు కృష్ణలంక పోలీసు వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఆమె నన్ను ఎక్కడికైనా ఆశ్రమం తీసుకొని చేర్పించండని అని స్థానికులను అడుగుతున్నది. పోలీసు డిపార్ట్మెంట్ వాళ్ళు స్పందించి ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించాలని. స్థానికులు కోరుకుంటున్నారు.

# నీరు చెట్టు పెండింగ్ బిల్లులు వెంటనే రైతుల ఖాతాలకు జమ చేయాలి

## - సన్న చిన్న కారు రైతులను అప్పుల ఊబి నుంచి కాపాడాలి

## - రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు



**(వి న్యూస్ విజయవాడ):** గత మూడు సంవత్సరాల ఏడు నెలలుగా నీరు చెట్టు బిల్లులు పెండింగ్ లో పెట్టడం దారుణమని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిర్వాకం కారణంగా పలువురు రైతులు ఆత్మహత్య చేసుకోగా వందలాది మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విజయవాడ కరెన్సీ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ను నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు కలిసి పెండింగ్ బిల్లులు పురోగతిని నివేదించారు. దీనిపై ఆయన స్పందిస్తూ నీరు చెట్టు బిల్లులు అందగా రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. నీరు చెట్టు నిధులు విడుదల కు జూన్ నెలలో జీవోలు మాత్రమే ఇచ్చి నగదు పూర్తిగా జమ చేయకపోవడం దారుణం అన్నారు. నీరు చెట్టు బాధితులకు బిల్లులు పూర్తిగా అందే వరకు కృషి చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు అమలు చేయకపోతే అవసరమైతే ఇంకొన్ని ధిక్కార పిటిషన్లు వేసి పనులు చేసిన రైతులకు అండగా ఉండాలని నీరు చెట్టు ఫిర్యాదుల విభాగానికి సూచనలు చేశారు.

హౌఈ సందర్భంగా ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సి.ఎఫ్.ఎం.ఎస్ లో టోకెన్ పడిన రూ. 1277 కోట్లు నీరు చెట్టు పెండింగ్ బిల్లులకు సంబంధించి 6210 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించగా ఆరువారాల్లో నగదు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోవడంతో ఇప్పటి వరకు 3200 మంది బాదిత రైతుల ధిక్కార పిటిషన్లు వేశారని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2022 నుంచి డిసెంబర్ 2022 వరకు 8 జీ.వోల ద్వారా రూ.546.17 కోట్లు విడుదల చేసి రైతుల ఖాతాల్లో రూ.375 కోట్లు మాత్రమే జమ చేసిందని తెలిపారు. చివరగా ఈనెల 27వ తేదీన 513 ధిక్కార కేసులకు సంబంధించి రూ.94.85 కోట్లు జీ.వో నెంబర్. 4342 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. నీరు చెట్టు పనులు చేసిన రైతులు డబ్బున్న బడా కాంట్రాక్టర్లు కాదని కేవలం గ్రామ అభివృద్ధి కోసం పనులు చేసిన అభివృద్ధి కాముకులు అని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి గతంలో నరేగా బిల్లులు విడుదల చేసిన మాదిరిగా సి.ఎఫ్.ఎం.ఎస్ లో టోకెన్ పడిన మొత్తం రూ.1277 కోట్ల లో మిగిలిన రూ.731 కోట్ల నిధులను వెంటనే విధులు చేసి సన్న చిన్న కారు రైతులను అప్పుల ఊభి నుంచి కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీరు చెట్టు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు పోతుగంటి పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 102 గ్రామాల్లో రీ సర్వే పూర్తి- కలెక్టర్



**(వి న్యూస్ మచిలీపట్నం)**: వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం క్రింద జిల్లాలో మొదటి దశలో రీ సర్వే చేపట్టినట్లు 112 గ్రామాలకు గాను 102 గ్రామాలలో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సీసీఎల్ఏ సాయి ప్రసాద్ గురువారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి జిల్లాల్లో రీ సర్వే సమీక్షించారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో రీ సర్వే ప్రగతి వివరిస్తూ జిల్లాలో మొదటి దశ రీసర్వే చేపట్టిన 112 గ్రామాలకుగాను 102 గ్రామాలలో రీ సర్వే పూర్తి (13వ నోటిఫికేషన్ జారీ) చేయడం జరిగిందని 101 గ్రామాల్లో ఫైనల్ ఆర్వోఆర్ పబ్లిష్ చేయడం జరిగిందన్నారు. 75 గ్రామాలకు సంబంధించి భూహక్కు పత్రాలు జనరేట్ చేయడం జరిగిందని, జనరేట్ అయిన గ్రామాల్లో భూహక్కు పత్రాలు పంపిణీ చేయడం జరుగుచున్నదని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, సర్వే ఎడి గోపాల్ రాజ్, సూపరింటెండెంట్ ల్యాండ్స్ రాధిక పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారము



**(విన్యూస్ -మచిలీపట్నం ):**: శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో గురువారం ఉదయం గం.10-30 ని.లకు నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారము జరిగినది. చైర్మన్ గా వంశపారంపర్య ధర్మకర్త అయిన ముత్తేవి రవికాంత్, సభ్యులుగా అన్నంభోట్ల బ్రహ్మానంద శాస్త్రి, వూర రామాంజనేయులు, సిగిరెడ్డి వెంకట ఉషారాణి, దాసరి జానకి భాయ్, తూము వెంకట లక్ష్మణ రావు, చీపురుపల్లి తిరుమల, చిమ్మిలి నాగ వెంకట శ్రీదేవి, దోనే రాధాభాయి, ఎక్స్ అఫిషియో మెంబర్ గా అర్చకులు ముత్తేవి సీతా రామాంజనేయ ప్రసాద్ లచే దేవస్థానము కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన అభినందన సభకు రిటైర్డ్ దేవదాయ శాఖా నిర్వహణాధికారి జక్కా ధర్మారాయుడు సభాధ్యక్షులుగా వ్యవహరించగా ముడా చైర్ పర్సన్ బొర్రా వెంకట నాగ దుర్గా భవాని విఠల్, మాజీ మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బొర్రా విఠల్, మచిలీపట్నం కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, శ్రీ నాగేశ్వర స్వామివారి దేవస్థానం చైర్మన్ రాగం ధర్మరాజు, దేవదాయ శాఖ మచిలీపట్నం డివిజన్ ఇన్స్పెక్టర్ కగ్గా శ్రీనివాసరావు, 13 వ డివిజన్ వైస్సార్సీపీ ఇంచార్జ్ గాజుల భగవాన్, వైస్సార్సీపీ నాయకులు చిటికిన నాగేశ్వరరావు, తదితరులు హాజరైనారు.

# ఆచార్య పన్యారంకు 12 జాతీయ అవార్డులు



**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నానికి చెందిన ప్రముఖ కవి సాహితీవేత్త పంచశతాధి అవార్డు గ్రహీత ఆచార్య పన్యారం సాంబశివరావు జాతీయ స్థాయి జమ్మూ-కాశ్మీర్, అస్సాం, త్రిపుర రాష్ట్రాల నుండి పన్నింది.హౌఅవార్డులలో మొత్తం 547 అవార్డులు సాధించారు. జాతీయ స్థాయిలో ఆచార్య పన్యారం వివిధ ప్రక్రియల లోని కవితా రచనలకు జమ్మూ హార్స్ సొసైటీ చ్చే మూడు, కాశ్మీర్ రాగ సొసైటీ చే నాలుగు, అస్సాం ఎక్సైన్స్ అకాడమిచే మూడ త్రిపురలోని అగర్తలా అరుణ కల్చరల్ చేరెండు మొత్తం 12 ప్రతిభా అవార్డులతో జ్ఞాపికలను పొందారు. 2022 నవంబర్ "తపల్లి మనోహరం" అంతర్జాల తెలుగు సాహిత్య మాస పత్రిక వారు పరిచయ వేదిక ద్వారా డాక్టర్ ఆచార్య పన్యారం సాంబశివరావును ప్రపంచ ఉపాధ్యాయుడుగా ప్రపంచ కవిగా, ప్రపంచ రచయితగా, ప్రపంచ సాహితీవేత్తగా ప్రపంచ దేశాలలో పరిచయం చేశారు. అంతేగాక ప్రపంచంలో ఐక్యరాజ్యసమితిహౌ యునె ఐదు అగ్రరాజ్యాలతో సహా 21 దేశాల నుండి అంతర్జాతీయ అవార్డులు, భారత దేశంలో 26 రాష్ట్రాల నుండి జాతీయ అవార్డులతో అరుదైన రికార్డును సాధించారు. 2022లో 52 జాతీయ అంతర్జాతీయ అవార్డులను సాధించడం బందరుకే గర కిరణమంటూ ఆచార్య పనారంను పలువురు విద్యా సాహితీవేత్తలు అభినందించారు.

# కలిదిండి ఆర్టీసీ ప్రయాణికుల నూతన ప్రాంగణం ప్రారంభం..



**(వి న్యూస్, కలిదిండి) :** ప్రజల ప్రయాణ అవసరాలకు అనుగుణంగా వసతులతో కూడిన ప్రయాణికుల ప్రాంగణం ఈ రోజున ప్రారంభించడం సంతోషంగా ఉందని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్) అన్నారు. ఈ ఉదయం కలిదిండిలో నూతనంగా నిర్మించిన ప్రయాణికుల ప్రాంగణాన్ని ఆర్టీసీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే డిఎన్ఆర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే డిఎన్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కలిదిండి ఒక ముఖ్య కూడలి అని ..భీమవరం-గుడివాడల మధ్య ముఖ్యమైన కేంద్రం అని.. నిత్యం ఈ గ్రామం మీదుగా 139 ఆర్టీసీ సర్వీసులు నడుస్తూ ఉంటాయని.. కలిదిండి , చుట్టుపక్కల గ్రామ ప్రజల ప్రయాణ అవసరాలకు 42 లక్షల రూపాయల వ్యయంతో బస్టాండ్ ను నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ నూతన బస్టాండ్లో పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, పాసింజర్ సీట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేసి ప్రయాణికులకు సౌకర్యాలు కలగజేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎక్స్ప్రెస్ సర్వీసులకు ఇంతకుముందు రిక్వెస్ట్ స్టాప్ లు ఉన్నచోట వాటిని పునరుద్ధరింపచేయాలని ఆర్టీసీ అధికారులను కోరారు.అదేవిధంగా ..భవిష్యత్ లో ఇంకా బస్టాండ్ స్థలం ఉన్నది కాబట్టి ప్రయాణికులు విశ్రాంతి గదులు..అలాగే స్టాల్స్, టిఫిన్ సెంటర్ వంటి సౌకర్యాలు కలగచేసే విధంగా చర్యలు గైకొనాలని అధికారుల్ని కోరుతున్నానని ఎమ్మెల్యే డి ఎన్ ఆర్ అన్నారు. ముఖ్యంగా పాతాళ భోగేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాల సందర్భంలో ఈ ప్రాంతానికి ఆర్టిసి వారు ప్రత్యేక బస్సులను నడపవలసిన అవసరం ఉందని ఆ దిశగా ఆర్టీసీ అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బస్టాండ్ నిర్మాణం పూర్తి కావడంలో పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే డిఎన్ఆర్ కి ధన్యవాదాలు అని అన్నారు. ఎమ్మెల్యే తన దృష్టికి తెచ్చిన రిక్వెస్ట్ స్టాపుల సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్టీసీ రీజనల్ చైర్మన్ తాతనేని పద్మావతి మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో కూడిన బస్ స్టేషన్ ప్రాంగణాన్ని ప్రజలు తమ సొంత ఆస్తిలా భావించి జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకుంటూ ముఖ్యమంత్రి జగనన్న తీసుకున్న నిర్ణయం వారి జీవితాల్లో గణనీయమైన మార్పుకు నాంది పలికిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపిటిఎమ్ ఎన్వీఆర్ వరప్రసాద్ ఏలూరు డిపో మేనేజర్ బి రాణి ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పిటిసి బొర్రాసత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి ల్,వైస్ ఎంపీపీ కూసంపూడి కనకదుర్గారాణి,గ్రామ సర్పంచ్ మసిముక్కు మారుతీ ప్రసన్న, ఏఎంసీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీరావు,కొండంగి సర్పంచ్ తిరుమల శెట్టి జ్యోతి,ఎంపీటీసీలు మహ్మద్ సఫాయితుల్లా, నీలి సుమన్, ఎండిఆఫీజ్, నాయకులు మాజీ ఏ ఎం సి చైర్మన్ నీలపాల వెంకటేశ్వరరావు,మండల వైకాపా అధ్యక్షులు తిరుమాని రమేష్,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గద్దె ఆనంద్, ఏ ఎం సి వైస్ చైర్మన్ పాము రవి కుమార్,పి ఏ సి ఎస్ అధ్యక్షురాలు ఊర కల్యాణి, బత్తిన ఉమామహేశ్వరరావు, సాగి చిన్నబ్బాయి రాజు,వడ్డి గంగరాజు, తిరుమలశెట్టి సుబ్రహ్మణ్యం, పేటేటి భోగేశ్వరరావు, నున్న భగవాన్, కందుల వెంకటేశ్వరరావు, చాంద్ భాషా, వడుపు వెంకట రామారావు, పామర్తి సత్యనారాయణ, కాల్వ మల్లయ్య, అనపర్తి వడ్డీకాసులు, వడ్లాని పార్థసారథి, గోదావరి సత్యనారాయణ,చిట్టూరి భోగేశ్వరరావు, ముద్దం గాంధీ,చిట్టూరి బుజ్జి,గుడివాడ ఫణి కుమార్, ముత్తిరెడ్డి సత్యనారాయణ,గండికోట ఏసుబాబు, నున్న రామచంద్రరావు, ద్రోణాద్రి నాగలక్ష్మి, విన్నకోట వెంకట సుబ్బారావు, పెరుమాళ్ళ భోగేశ్వర రావు,నీలపాల భోగేశ్వరరావు,ఊర శ్రీధర్, ఇమ్మానేని లక్ష్మణరావు, పోసిన కొండ,ద్రోణాద్రి ఫ్రాన్సిస్,పడవల శ్రీను,జిమ్ రెడ్డి,హౌతిరుమలశెట్టి సుబ్రహ్మణ్యం ,నున్న భగవాన్,నీలపాల భోగేశ్వరరావు, చక్కా జగన్ ఇమ్మానేని లక్ష్మణరావు,పోసిన కొండ, ద్రోణాద్రి ఫ్రాన్సిస్, పడవల శ్రీను, బత్తిన ఉమామహేశ్వరరావు మార్కెట్ యార్డ్ సెక్రటరీ వరలక్ష్మి, ఎమ్మార్వో తేజమణి, ఎంపీడీఓ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ ఏటీఎం మురళి ఈ ఈ రాజశేఖర్ ఏఈ శ్రీనివాస్ పిఆర్ఓ నరసింహం ఎలక్ట్రికల్ డి ఈ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సర్పంచుల సంఘం అధికార ప్రతినిధిగా తిమోతి



**(వి న్యూన్,మచిలీవట్నం):** కృష్ణాజిల్లా మచిలీపట్నం స్థానిక మచిలీపట్నం నియోజకవర్గంలోని పెదయాదార సర్పంచ్ , మచిలీపట్నం జనసేన పార్టీ మండల అధ్యక్షులుహౌహౌగల్లా తిమోతిహౌని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపకులు ,హౌసర్పంచ్ల సంఘంహౌఅధ్యక్షులుహౌహౌయలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ సూచనల మేరకు సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ ముత్యాలరావు అధ్యక్షతన నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు దీనికి సర్పంచ్ గల్లా తిమోతి స్పందిస్తూ రాష్ట్రంలోని 12900 మంది సర్పంచులకుహౌ, అధ్యక్ష , అధ్యక్షులు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ తనకి కేటాయించిన పదవి లో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల తరఫున పోరాటం చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా సర్పంచులకి రావలసిన హక్కులు నిధులు, విధులు, విషయంలో అలుపెరగని పోరాటం చేసే దిశగా పనిచేస్తానని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , రచించిన రాజ్యాంగ పరిధిలోని తమ పదవులకు ఏ దుష్టశక్తి ఎదురొచ్చినా రాష్ట్ర సర్పంచుల తరఫున పోరాడి నిలబడతానని పేర్కొన్నారు సర్పంచుల తరఫున పోరాటం చేసే దిశగా తనకి ఈ అవకాశాన్నిచ్చిన వై వి బి రాజేంద్రప్రసాద్ కి , తన మీద విశ్వాసం ఉంచి సర్పంచ్ ఎలక్షన్స్ లో నిలబడే విధంగా అవకాశం కల్పించిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి , తనని సర్పంచ్ గా గెలిపించిన పెదయాదర పంచాయతీ ప్రజలకు

# ఢిల్లీ స్వామీజీకి సత్కారం



**(వి న్యూస్ నెల్లూరు):** పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ , శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు లోని బి.వి.నగర్ నందు ఢిల్లీ నుండి విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త విశ్వనాధ స్వామీజీ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం కరోనా ఆయుర్వేద వైద్యులు బొనిగి ఆనందయ్య, సినీ దర్శకులు మహేష్ చంద్, శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, కల్లగుంట శ్రీకాంత్, గొలగమూడి వెంకయ్య స్వామి శిష్యులు నారాయణ దాసు స్వామి, పేర్నపాటి కృష్ణ చైతన్య రాజు తదితరులు పాల్గొన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279